ఏదుల పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న మంత్రులు, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు

ఏదుల రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రులు

రేవల్లి , మే 1: మండలంలోని ఏదుల రిజర్వాయర్‌ను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ డ్డి మంత్రి జూపల్లి కృష్ణారావుతో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపు హౌస్‌ను, టన్నెల్ పనులను పరిశీలించారు. ముందుగా రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను మంత్రులు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా డ్డి, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ డీఈ సత్యనారాయణ, అధికారులు, కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్, ఉమ్మడి మండల కాంగ్రెస్ ఇన్‌చార్జి సత్యశీల డ్డి, మండల అధ్యక్షుడు వాడాల పర్వతాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేడేను పండుగలా నిర్వహించుకోవాలి

- ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

అమరచింత లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

అమరచింత, మే 1: మేడే ను పండుగలా నిర్వహించుకోవాలని ఖమ్మం జిల్లా ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. ఆత్మకూర్, అమరచింత మండలాల్లో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ మాస్‌లైన్, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ, టీఎన్‌టీయూసీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను నిర్వహించారు. ముందుగా పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎర్రజెండాను ఆవిష్కరించారు. అమరచింత మండల కేంద్రంలోని మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల తమ హక్కులను సాధించుకున్న మేడేను పండుగ దినంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహి మూర్, వెంకటేశ్, రమేశ్, ఆజయ్, రాజు, టీయూసీఐ నాయకులు సూర్యం, మాస్‌లైన్ పార్టీ నాయకులు రాజన్న, రాజు పాల్గొన్నారు.

తూకం చేసిన ధాన్యం త్వరగా తరలించాలి

బుద్ధారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గోపాలపేట, మే 1 : కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మండలకేంద్రం తోపాటు బుద్ధారం, పొల్కెపహాడ్ కొను గోలు కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని గోదాంలకు తరలించాలని ఆదేశించారు. అవసమైతే అందుబాటులో ఉన్న ట్రాక్టర్లలో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. ట్రాక్టర్లలో తరలించిన ధాన్యం ముందుగా దించుకోవాలని, త్వరలోనే లారీల సమస్య తీరుతుందని, అంతవరకు ట్రాక్టర్లను సైతం వాడుకోవాలని సూచించారు. అదేవిధంగా లారీలు పెట్టడంలో కాంట్రాక్టర్లు ఆలస్యం చేయవద్దన్నారు. ఆయన వెంట తాసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ యాదయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలి

న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న జడ్జి

- ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి శ్రీనివాస్

గద్వాల, మే1 : కార్మికులందరూ లేబర్, ఇస్రం కార్డులు పొంది ఉండాలని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల కార్డుల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని మీ సేవ కేంద్రంలో తమ పేర్లు నమోదు చేయించుకొని కార్డులు పొందవచ్చన్నారు. కార్మికుల సమస్యలు ఏవైనా ఉంటే దరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు వేణుగోపాల్,మోయిన్‌పాషా, న్యాయవాదులు రాజేందర్, శ్రీనివాసులు, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, BRINADA KUMARI KL D/O K LAZARUS, R/o H-No: 1-3-111/2, Rajendra Nagar, Mahabubnagar town and Dist., T.G., hereby State that I have changed my name from BRINADA KUMARI KL (as per my educational Certificates and Aadhar card recorded) to K.L. BRUNDA.
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రెపరెపలాడిన కార్మికుల జెండా

- జెండాలను ఆవిష్కరించిన నాయకులు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో జెండావిష్కరిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్/పెబ్బేరు/కొత్తకోట/మదనాపురం/పాన్‌గల్/గద్వాలటౌన్/మల్దకల్/అలంపూర్/అయిజ/గట్టు, వడ్డేపల్లి, మే 1: జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో ఆర్టీసీ, సీఐటీయూ, సీపీఎం, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఆర్ఎస్ అనుబంధ బీఆర్‌కేవీ సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాలను ఆవిష్కరించి నాయకులు మాట్లాడారు. వనపర్తిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నది మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అని, కార్మికుల సంక్షేమమే పరమావధిగా కేసీఆర్ పాలన కొనసాగిందన్నారు. అలాగే వామపక్ష కార్మిక సంఘాలు, యూటీఎఫ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. మాతాజీ సంక్షేమ దవాఖాన, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఇందిరాగాంధీ చౌరస్తాలో ఏఐటీయూసీ జెండావిష్కరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తా, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు.జోగుళాంబ గద్వాలలో జిల్లా కేంద్రంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట స్వామి సీపీఎం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అలాగే ఏఐటీయూసీ ఆధ్వర్యం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, వాటిని కాపాడుకునేందుకు ప్రతి కార్మికుడు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్ పిలుపునిచ్చారు. గురువారం పాన్‌గల్ మండలకేంద్రంతోపాటు తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లి తండా, రేమద్దుల గ్రామాల్లో మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేవీపీఎస్ జిల్లా నాయకుడు రాజు ఆధ్వర్యంలో అలంపూర్ మున్సిపాలిటీలో జెండావిష్కరణ చేశారు. అయిజ మున్సిపాలిటీలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో విద్యుత్ యూనియన్ నాయకుడు రామకృష్ణ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మదనాపురం మండలకేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మే డే ఉత్సవాలను అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మల్దకల్ మండలంలో పలు గ్రామాల్లో కార్మికులు డప్పులతో ర్యాలీ నిర్వహించారు. గట్టు మండల కేంద్రంతో పాటు మాచర్ల, బలిగేర తదితర గ్రామాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కొత్త కోట పట్టణంలో మే డే ఉత్సవాలను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా కొత్తకోట మండలక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్, ఆటో మొబైల్స్ కార్మికులు పాల్గొని మే డే వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆవరణలో మే డే ఉత్సవాలు జరుపుకొన్నారు.

గద్వాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

వనపర్తిలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండావిష్కరించి మే డే వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

నేరాలకు పాల్పడే వారికి శిక్షలు తప్పవు

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్/కొత్తకోట, మే 1 : నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు తప్పవని ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. రాత్రి పూట ఇంటి ఎదుట నిద్రించే మైనర్ బాలికను ఎత్తుకెళ్లి నోట్లో గుడ్డను కుక్కి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నేరం రుజువు కావడంతో నేరస్తుడికి 20 ఏండ్ల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ.25వేల జరిమానాను జిల్లా ప్రధాన జడ్జి ఎం.ఆర్ సునీత విధిస్తూ గురువారం తీర్పు ప్రకటించిందని ఎస్పీ ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలకు వివరిస్తూ కొత్త కోట పోలీస్ పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమీప బంధువు చిన్న నాన్నమ్మ చనిపోవడంతో దినవారాల్లో పాల్గొనేందుకు పాఠశాల నుంచి వచ్చిన బాలికపై అదే గ్రామానికి చెందిన జి.చెన్నయ్య ఒంటరిగా నిద్రిస్తున్న మైనర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందినప్పటికీ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మదనాపురం మండల కేంద్రంలోని అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదవుతుంది. ఈ ఘటనపై మే 18, 2021న కొత్త కోట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి కొత్తకోట ఎస్సై నాగశేఖర్ డ్డి కేసు నమోదు చేయగా అప్పటి సీఐ మల్లికార్జున్ డ్డి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు మేరకు ఘటన జరిగిన ప్రాంతం లో ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులు దినవారాల తర్వాత కానాయపల్లి శివారులోని శివాలయంలో నిద్ర చేయుటకు వెళ్లారు. అదే రోజు రాత్రి భోజనం చేసిన అమ్మాయి అత్త, మామ, బాబాయితో కలిసి ఇంటి ఎదుట నిద్రిస్తున్నారు. వారిని గుర్తించిన నేరస్తుడు చెన్నయ్య నిద్రపోతున్న అమ్మాయి దగ్గరికి వెళ్లి నోట్లు చున్ని కుక్కి బలవంతంగా అక్కడి నుంచి తమ ఇంట్లోకి ఎత్తుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. అత్త, మామ నిద్ర లేచి అమ్మాయి కోసం వెతుకుతుండగా నేరస్తుడు భయంతో వదిలిపెట్టి పారిపోయాడు. చుట్టు పక్కల వారు, సమీప బంధువులు పోలీసులకు ఘటనకు సంబంధించిన వివరాలను వివరించారు. ఆధారాలను సేకరించిన అప్పటి సీఐ నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జ్‌షిట్ దాఖలు చేశారు. ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ రాంబాబు, ఎస్సై ఆనంద్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి కె.సత్యం, హెడ్ కానిస్టేబుల్ జి.మన్నెం కొండ, కోర్టు కానిస్టేబుల్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షాలను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాసచారి వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన జడ్జి తీర్పును వెలువరించినట్లు ఎస్పీ చెప్పారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు అమలులో ఉన్నంత వరకు జిల్లాలో పోలీస్ అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు , సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాళ్లలో కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు.

ఎడ్ల బండ్లకు దారి ఇవ్వండి..

గద్వాల అర్బన్, మే 1: నియోజకవర్గంలోని ధరూరు మండలంలోని జాంపల్లిలో రైతులు తమ వ్యవసాయ పొలంలోకి వెళ్లేందుకు ఎడ్ల బండ్లకు రైల్వే అధికారులు దారి ఇవ్వడానికి నిరాకరించడంతో గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని కలిసి వివరించారు. ఈ విషయమై ఎమ్మెల్యే జాంపల్లి గ్రామాన్ని సందర్శించి రైల్వేట్రాక్‌ను పరిశీలించారు. రైల్వేట్రాక్ వెంబడి సుమారు రెండువేల ఎకరాల వ్యవసాయ పొలం ఉందని, రైతులు తమ పొలాలకు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు వెళ్లడానికి దారి ఇవ్వాలని రైల్వే అధికారులతో మాట్లాడారు. దీంతో రైల్వే అధికారులు రైతులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక దారిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల, మే1: కేంద్రప్రభుత్వం జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగాల పనితీరు మెరుగు పర్చేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించిందని వీటి కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. దరఖాస్తు చేసుకోవడానికి మే 10వ తేదీ చివరి తేదీగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఇతర వివరాలకు www.nimsme.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించాలన్నారు. వివరాల కోసం 8688921546 ను సంప్రదించాలన్నారు.

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, మే 1: జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో పారదర్శకంగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రదేశంలో బారికేడ్స్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని, పనిచేయని సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, సీఐలు రవిబాబు, శ్రీనివాస్, టాటాబాబు, ఎస్సైలు పాల్గొన్నారు.

7న సీజ్ చేసిన ఇసుక వేలం

జిల్లా ఘణపురం, మే 1: మండలంలోని మల్కిమియాన్‌పల్లి గ్రామ శివారులోనిపిల్లి వాగులో అక్రమంగా నిల్వ చేసిన 105 ట్రాక్టర్ల ఇసుకను జిల్లాఘణపురం ఆర్ఐ సమక్షంలో సీజ్ చేసినట్లు తాసీల్దార్ సుగుణ, ఎస్సై సురేశ్‌గౌడ్‌తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మల్కిమియాన్‌పల్లి గ్రామ శివారులో సీజ్ చేసిన ఇసుకను క్యూబిక్ మీటర్‌కు రూ.600చొప్పున ట్రాక్టర్‌కి రూ.1800 కనీస ధరను నిర్ణయించి ఇసుకకు వేలం వేయుటకు నిర్ణయించినట్లు చెప్పారు. ఆసక్తి గల వారు ఈనెల 7వ తేదీన ఉదయం 11గంటలకు తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని చెప్పారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

వడ్డేపల్లి, మే 1: అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లెడదిన్నె గ్రామస్తులు లబ్ధిదారుల స్థలాలను పరిశీలించడానికి వచ్చిన ఎంపీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్‌ను అడిగారు. గ్రామంలో 15ఇండ్లు మంజూరైతే మొదట లిస్టులో ఎంపికైనా వారిని పక్కన పెట్టి ఎక్కువ శాతం కాంగ్రెస్ సానుభూతిపరులకే ఇళ్లు మంజూరు చేయించారని గ్రామస్తులు వెంకటేశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధు తదితరులు ఆరోపించారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణను వివరణ కోరగా.. ఇందిరమ్మ కమిటీవారు కలెక్టర్‌కు ఎల్‌పన్ లిస్టు పంపారన్నారు. పై నుంచి వచ్చిన లిస్టు ప్రకారమే మేము గ్రామంలో ఇళ్ల స్థలాల పరిశీలన చేపట్టామన్నారు.

లబ్ధిదారుల స్థితిగతుల పరిశీలన

అయిజ, మే 1 : మండలంలోని ఉప్పల క్యాంపు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారుల స్థితిగతులను ఏవో జనార్దన్ పరిశీలించారు. గురువారం గ్రామానికి చేరుకున్న ఏవో లబ్ధిదారులు నివసిస్తున్న గడిసెలు, శిథిలావస్థలో ఇండ్లు పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మంజుల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ తైబజార్‌ను రద్దు చేయాలి

అయిజ, మే 1 : అయిజ మున్సిపల్ తైబజార్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు, చిరు వ్యాపారులు, ఆటో యూనియన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ సైదయ్యను కోరారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్ల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో గతంలో మున్సిపాలిటీలో తైబజార్‌ను రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని, ప్రస్తుతం తిరిగి చిరు వ్యాపారులకు నష్టం చేకూర్చే విధంగా మున్సిపల్ అధికారులు నిర్ణయం తీసుకుని తైబజార్ వేలం నిర్వహించి రూ. 21.48 లక్షలకు గుత్తేదారుకు కట్టబెట్టడం కుదరదని కమిషనర్‌కు వివరించారు. ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వెంటనే తైబజార్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాండురంగ రాజు, సాంబశివుడు, లక్ష్మన్న, మీసాల ఈరన్న, చిరు వ్యాపారులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను అభినందించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తికి ఈఎస్ఐ దవాఖాన

వనపర్తి టౌన్, మే 1: జిల్లాలో త్వరలో ఈఎస్ఐ దవాఖాన ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేడే దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై కార్మికులను శాలువాలతో సన్మానించారు. అనంతరం బసవన్నగడ్డలో లైట్ మోటర్ వెహికిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మికుల దినోత్సవం వేడుకల్లో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పారిశుధ్య అధికారి మహేశ్వర్ డ్డి, నాయకులు చీర్ల చందర్, మహేశ్, అయుబ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పెద్దమందడి, మే 1: వేసవి క్రీడా శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్ డ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు తనవంతుగా మంచినీటి సౌకర్యాన్ని అందిస్తానని తెలిపారు.. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తామని హాకీ శిక్షకులు మన్యంయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, విద్యార్థులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

వనపర్తి టౌన్, మే 1 : కార్మికులు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి, సీనియ్ సివిల్ జడ్జి వి.రజిని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని వనపర్తి జిల్లా మార్కెట్ యార్డ్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులు వారిపై దైనందిన జీవితంలో లేబర్ చట్టాలపై బాధ్యతగా మెలగాలని , మహిళా కార్మికులు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. జూన్ 14వ తేదిన జరిగే లోక్ అదాలతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, డీఆర్డీవో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బాష్యనాయక్, రఫీక్, న్యాయవాదులు ఉత్తరయ్య, కృష్ణయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి రజిని

బాధితులకు ఎల్‌వోసీ అందజేత

అలంపూర్ చౌరస్తా, మే 1: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తున్నానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. గురువారం బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు బయట తిరగకుండా ఉదయమే పనులు చూసుకోవాలన్నారు. అనంతరం నియోజకవర్గంలోని అయిజ పట్టణానికి చెందిన విజయ్ రెడ్డికి రూ.3లక్షల ఎల్‌వోసీ కాపీని అందించామని, అలాగే వడ్డేపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన కర్రెప్పకు రూ.5లక్షలు, అయిజ మండలంలోని తొత్తి నోనిదొడ్డికి చెందిన కాశమ్మకు రూ. 6.50 లక్షల ఎల్‌వోసీ కాపీలను బాధితకుటుంబ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి, పరమేశ్వర్ డ్డి, రఘురెడ్డి, గోపాల్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బాధితులకు ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

నర్సింగ్ విద్యార్థినుల మృతికి బీఆర్ఎస్ నాయకుల నివాళి

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు హనుమంతు నాయుడు

గద్వాల, మే 1: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నర్సింగ్ విద్యార్థులైన మహేశ్వరి,మనిషాశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ గురువారం రాత్రి అంబేద